దేవదుందుభులతోడ తేటతెల్లమైనాడు

ప: దేవదుందుభులతోడ తేటతెల్లమైనాడు సేవించరో యిదే వీడే సింగార దేవుడు

చ: బంగారు మేడలలోన బన్నీట మజ్జనమాడి అంగముతడి యొత్తగా నదే దేవుడు

ముంగిట బులుకడిగిన ముత్యమువలె నున్నాడు కుంగని రాజసముతో కొండవంటి దేవుడు

చ: కాంతులు మించిన మాణికపు దోరణము కింద అంతట గప్పురముచాతు కదే దేవుడు

వొంతల నమృతమే వోగై నట్టున్నవాడు సంతతము సంపదలసరిలేని దేవుడు

చ: తట్టుపుణుగు నించుక దండి సొమ్ములెల్లా బెట్టి అట్టేలమేల్మంగ నరుత గట్టి సెట్టన

నమ్మినవారి నిధానమై వున్నవాడు పట్టపు శ్రీవేంకటాద్రిపతియైన దేవుడు

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla